ప్రజాశక్తి
శుక్రవారం 19 జనవరి 2024 5
శ్రీ సత్యసాయి

టిడిపితోనే అభివృద్ధి : కందికుంట

చంద్రబాబుతో పవన్‌కుమార్

కదిరి అర్బన్ : ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి కావాలన్నా, రాష్ట్రంలో యువతకు జాబు రావాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని వాల్మీకి పాఠశాల అధినేత పవన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మంగళగిరి టిడిపి ప్రధాన కార్యాలయంలో కదిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు సమక్షంలో పవన్‌కుమార్‌రెడ్డి టిడిపిలో చేరారు. ఈసందర్భంగా చంద్రబాబు నాయుడు పవన్ కుమార్ రెడ్డితోపాటు వారి మిత్రబృందానికి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కదిరి మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ మహబూబ్ బాషా గాండ్లపెంట మండలం జూపల్లి సర్పంచి సిద్ధారెడ్డి వైసీపీ నాయకులు తో పాటు గాండ్లపెంట మండల బిజెపి నాయకులు శివానందతో పాటు వైసిపి నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు.

విషాదం

విద్యుదాఘాతంతో తండ్రీకుమారుడు మృతి

మృతి చెందిన భయపరెడ్డి... రాజారెడ్డి (ఫైల్ ఫొటో)

అనంతపురం జిల్లా నార్పల మండల పరిధిలోని జగంరెడ్డిపల్లి గ్రామంలో గురువారం ఉదయం తీవ్ర విషాదఘటన చోటు చేసుకుంది. పొలంలో మోటారు మరమ్మతు నిమిత్తం వెళ్లిన తండ్రీకుమారుడు ఇద్దరూ విద్యుత్ షాక్‌తో మరణించారు. సంక్రాంతి పండుగ ముగిసిన మరునాడే ఈ ఘటన చోటు చేసుకోవడంతో ఆ కుటుంబం, గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబ పెద్ద, చేతికందిన కుమారుడు ఒకే సారి మరణించడంతో ఆ ఇళ్లు కన్నీటి సంద్రం అయ్యింది. ఉదయం ఇంటి నుంచి పొలంకు వెళ్లిన తండ్రీకుమారులు ఇద్దరూ విఘత జీవులుగా పొలంలో పడి ఉండడాన్ని చూసి కుటుంబ సభ్యులు, బంధువులు గుండలవసేలా రోధించారు. నార్పల మండలం జంగంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన భయపరెడ్డి(43), ఆయన కుమారుడు రాజారెడ్డి(17) ఇద్దరూ పొలంలో విద్యుత్ షాక్‌కు గురై మరణించారు. వేరుశనగ పంటకు నీటి తడిని అందచే క్రమంలో భాగంగా మోటార్‌ను పట్టుకోవడంతో షాక్ గురై వీరు మృతి చెందారు. పండుగ పూట చోటు చేసుకున్న ఈ విషాధ ఘటనతో జంగంరెడ్డి పల్లి గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

వార్త మెయిన్‌లో

కలకలం

పుట్టపర్తిలో ఎడిపై హత్యాయత్నం

తీవ్రంగా గాయపడిన ఎడి రాజశేఖర్‌రెడ్డి

శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో బుధవారం రాత్రి తీవ్ర కలకలం రేగింది. జిల్లా స్థాయి ప్రభుత్వ ఉద్యోగిపై ఆయన ఇంటి వద్దనే హత్యాయత్నం జరిగింది. కళ్లలో కారం చల్లి ఇనుపరాడ్డుతో గుండెల్లో పొడిచారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో జనం ఉలిక్కి పడ్డారు. శ్రీ సత్యసాయి జిల్లా భూగర్భ జలవనరుల శాఖలో ఎడీగా రాజశేఖర్‌రెడ్డి పని చేస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగుల వికలాంగుల సంఘం నాయకునిగానూ పని చేస్తున్నారు. ఈయనపై హత్యాయత్నం జరగడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కుటుంబ కలహాలా.. లేక కార్యాలయంలో విభేదాలా మరో ఏమైనా కారణాలు ఉన్నాయన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితుడు హిందూపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. రాజశేఖర్ రెడ్డిపై హత్యాయత్నంను జిల్లా వికలాంగుల సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు.

వార్త మెయిన్‌లో

స్వాధీనం

రూ.1.75 కోట్లు పట్టివేత

స్వాధీనం చేసుకున్న డబ్బు వివరాలను వెల్లడిస్తున్న పోలీసు అధికారులు

ఉరవకొండ : ఆంధ్ర–కర్ణాటక సరిహద్దులోని విడపనకల్లు మండల శివారులో 42వ జాతీయ రహదారిలో పోలీసులు భారీగా నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్ర–కర్ణాటక సరిహద్దులో ఉన్న సెబ్ చెక్‌పోస్ట్ వద్ద అనంతపురం సెబ్ జిల్లా అడిషనల్ ఎస్పి జి.రామకృష్ణ, గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప, ఎస్ఐ ఖాజాహుస్సేన్, సెబ్ ఎస్ఐ రమణారెడ్డి, సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా బళ్లారి నుంచి అనంతపురం వైపు వెళ్తున్న ఓ కారులో రూ.1.75 కోట్లను పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించి కారు డ్రైవర్ సీటులో కూర్చొన్న వ్యక్తిని ఆరాతీయగా తాను కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా సిరిగుప్ప తాలూకాకు చెందిన కృష్ణారెడ్డిగా చెప్పినట్లు పోలీసులు తెలిపారు. బెంగళూరులో స్థలం కొనుగోలు నిమిత్తం సిరిగుప్ప నుంచి బెంగళూరుకు వెళ్తున్నట్లు చెప్పారన్నారు. డబ్బుకు సంబంధించిన ఎలాంటి ఆధారాలూ చూపకపోవడంతో డబ్బుతో పాటు కారును సీజ్ చేసి ఐటి విభాగం అధికారులకు స్వాధీనం చేశారు.

23న ఉరవకొండలో ముఖ్యమంత్రి పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, విశేశ్వరెడ్డి తదితరులు

ప్రజాశక్తి-ఉరవకొండ

ఈనెల 23వ తేదీన ఉరవకొండ పట్టణంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. వైఎస్సార్ ఆసరా పథకానికి సంబంధించి స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక సహాయం జమ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ముఖ్యమంత్రి ఉరవకొండలో పర్యటించనున్న నేపథ్యంలో గురువారం సాయంత్రం ఉరవకొండ పట్టణంలోని డిగ్రీ, జూనియర్ కళాశాల గ్రౌండ్‌లు, అనంతపురం రోడ్ లోని భారత్ పెట్రోలియం వద్ద, విడపనకల్ రోడ్ లో ఉన్న స్థలాలను కలెక్టర్ ఎం.గౌతమి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరెడ్డి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ ఆసరా పథకానికి సంబంధించి స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక సహాయం జమ చేసే కార్యక్రమం ఉరవకొండలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రాథమికంగా సభాస్థలి, హెలిప్యాడ్, పార్కింగ్‌ల కోసం పలు చోట్ల స్థల పరిశీలన చేశామన్నారు. కూడేరు, గుంతకల్లు, నియోజకవర్గం సంబంధించి అన్ని మండలాల నుంచి వచ్చే వారికి పార్కింగ్ ఏర్పాట్ల కోసం అవసరమైన స్థలాలను పరిశీలించామన్నారు. రెండు రోజుల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించి ఏర్పాట్లు, తదితర అంశాలపై ఆదేశాలు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీవో వి.శ్రీనివాసులు రెడ్డి, డీఆర్డీఏ పీడీ నరసింహారెడ్డి, డీఎస్పీ నరసింగప్ప, వైసిపి యువజన విభాగం జోనల్ ఇన్‌ఛార్జి వై.ప్రణయ్ రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, ఆర్అండ్‌బి డిఈ కాటమయ్య, తహశీల్దార్ శ్రీధర్ మూర్తి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ అపూర్వ భరత్‌కు వినతి పత్రం ఇస్తున్న ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు

రవాణా రంగం కార్మికుల కడుపు కొట్టొద్దు

ప్రజాశక్తి -పెనుకొండ

రవాణా రంగంపై ఆధారపడిన కార్మికుల కడుపు కొట్టొద్దని ట్రాన్స్‌పోర్ట్ రంగం రాష్ట్ర నాయకులు రఫిక్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సబ్ కలెక్టర్ అపూర్వ భరత్‌కు వినతి పత్రం సమర్పించారు. రఫిక్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల ఆటో కార్మికులకు నష్టం కలగకుండా ప్రత్యామ్నాయం చూపాలని కోరారు. ఉచిత బస్సు ప్రయా ణం వల్ల నష్టపోతున్న ప్రతి ఆటో కార్మికుడికి నెలకు రూ. 12వేలు ఇవ్వాలని, జిఒ–21 రద్దు చేయాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, వాహన మిత్ర పథకాన్ని రూ. 20వేలకు పెంచాలని, లైసెన్స్ కలిగిన ప్రతి డ్రైవర్‌కి వాహన మిత్ర పథకాన్ని వర్తింపజేయలని, 50 ఏళ్లు దాటిన డ్రైవర్లకు పింఛను ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ రంగం జిల్లా కార్యదర్శి పెడపల్లి బాబా, సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, ఆటో కార్మికుల యూనియన్ నాయకులు తిప్పన్న, మూర్తి పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘాల బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

సత్యసాయిజిల్లాలో ఆర్యవైశ్యసంఘాల బలోపేతానికి కృషిచేస్తానని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జేపీకే రాము తెలిపారు. స్థానిక ఆర్యవైశ్య పాతసత్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జిల్లాలో ఆర్యవైశ్యసంఘం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ఆర్యవైశ్య జిల్లా సంఘాన్ని ఎం పికచేశారు. ధర్మవరానికి చెందిన కలవల మురళీధర్‌ను జిల్లా ఉపాధ్యక్షులుగా, సహకార్యదర్శులుగా ఏవీప్రసాద్, కాకుమాని విద్యాసాగర్, చిలుముకూరి రామ, గ్రంధే శ్రీనివాసులు, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులుగా కలవల నాగతేజ, జిల్లా వాసవి మాలాదారణ కమిటి అధ్యక్షులుగా గోపాల్ చంద్రకాంత్‌ను ఎంపిక చేశామని జిల్లా అధ్యక్షులు జేపీకేరాము తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కలవలరాంకుమార్, రవీంద్రుడు, శ్రీకాంత్, దొంతిమహేశ్ తదితరులు పాల్గొన్నారు.

మెగా చెక్కును విడుదల చేస్తున్న జెసి అభిషేక్ కుమార్, అధికారులు

పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి : జెసి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ద్వారా పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. నవరత్నాల్లోని పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి అర్హులైన లబ్ధిదారులకు వడ్డీ రియంబర్స్‌మెంట్ అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలో జమ చేశారు. కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ తో పాటు గృహ నిర్మాణ శాఖ పిడి వెంకట నారాయణ, ఒఎస్ డి చంద్రమౌళి రెడ్డి, ఈఈ నాగరాజు, ఏఈలు గౌస్ మోదిన్, ప్రవళిక లబ్ధిదారులు తదితరులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, పేద కుటుంబాలకు ఇళ్లస్థలాలు మంజూరు చేయడమే గాక నిర్మాణాలు కూడా చేపట్టి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా బ్యాంకులు అందిస్తున్న రుణాల నేపథ్యంలో పేద కుటుంబాలకు భారం పడకుండా పావలా వడ్డీకే రుణాలు అందిస్తూ ఆపై వడ్డీ భారాన్ని ప్రభుత్వం భరిస్తోందన్నారు. అర్హులైన కుటుంబాల సొంతింటి కలలు సాకారం చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్వయం సహాయక బృందాలలోని మహిళలకు ఒక్కొక్కరికి రూ.35వేలు చొప్పున బ్యాంకు ద్వారా 54,441 మందికి రూ. 191.80 కోట్లు చేకూరగా ఇందులో 14,420 మందికి మొదటి దశ వడ్డీ రియంబర్స్‌మెంగ్‌కు గాను రూ. 1.59 కోట్లు జిల్లాకు మంజూరు అయ్యాయి. ఈ నేపథ్యంలో లబ్ధిదారులకు మెగా చెక్కు ను జాయింట్ కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

కల్లురొప్పం గ్రామస్తుల మొర

ప్రజాశక్తి-గుడిబండ

మండల పరిధిలోని కల్లురొప్పం గ్రామంలో మూడు నెలలుగా తాగునీటి సమస్య నెలకొంది. నీటి కోసం గ్రామస్తులు వ్యవసాయ బోర్లు, బావులను ఆశ్రయిస్తున్నారు. ఈ విషయమై సర్పంచి, అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేదని స్థానికులు గోపాలప్ప, రాజు, రంగప్ప, అశ్వత్తమ్మ తిప్పేస్వామి, లక్ష్మీదేవి, తదితరులు వాపోయారు. గ్రామ తాగునీటి అవసరాల కోసం గతంలో 3 బోర్లు తవ్వించగా అందులో వస్తున్న అరకొర నీటితోనే గ్రామస్తులు దాహార్తి తీర్చుకుంటూ వచ్చారు. ప్రస్తుతం భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటడంతో 3 బోర్లలో నీటిమట్టం తగ్గి గ్రామానికి సరిపడా నీరు లభ్యం కావడం లేదు. ఇకనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మానసిక రుగ్మతలతో అనర్థాలు

అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు జిల్లా జడ్జి శైలజ

ప్రజాశక్తి-హిందూపురం

మానసిక రుగ్మతల వల్ల అనేక నష్టాలు చవిచూడాల్సి వస్తుందని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన మానసిక రుగ్మతల న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. మత్తు పదార్థాలకు బానిసలు కావడం వల్ల కుటుంబాలు సమాజపరంగా ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. తాగుడు, జూదం, సెల్ ఫోన్ వాడకాలపై సాధ్యమైనంత వరకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం సెల్ ఫోన్ లో వాడకం విపరీతంగా పెరిగిపోయిందని తద్వారా మానసిక సమస్యలతో పాటు శారీరక ఆరోగ్య సమస్యలు కూడా ఉత్పన్నమవుతున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకరు బాగుంటే వారిని చూసి అసూయా ద్వేషాలు పడటం కూడా మానసిక రుగ్మతేనని పేర్కొన్నారు. మానసిక వ్యాధి నిపుణురాలు డాక్టర్ జీవన మాట్లాడుతూ మానసిక రోగుల అభ్యున్నతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. అనంతరం ఏపీపీ ఇదాద్ ఆధ్వర్యంలో ఏడీజే ఆసుపత్రి పర్యవేక్షకులు రోహిల్ కుమార్, ఆర్ఎంఒ రుక్మిణమ్మ, డాక్టర్ రాజగోపాల్ తదితరులు మానసిక రోగులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఏజీపీ శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు సుదర్శన్, సుధాకర్, ఈశ్వర్, మనోహర్, ఎస్ఐ జయరాం, లిజనింగ్ అధికారి శ్రీనివాసులు, లోక్ అదాలత్ సిబ్బంది శారద తదితరులు పాల్గొన్నారు.

తుంగోడు గ్రామంలో ఆర్‌బికె భవనాన్ని ప్రారంభించిన మంత్రి ఉషశ్రీచరణ్

సంక్షేమం, అభివృద్ధిలో దేశానికే ఆదర్శం : మంత్రి

ప్రజాశక్తి-సోమందేపల్లి

అభివృద్ధి, సంక్షేమంలో వైసిపి ప్రభుత్వం దేశానికే ఆదర్శమని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని తుంగోడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలను గురువారం ముఖ్యఅతిథి ఉషశ్రీచరణ్ ప్రారంభించి మాట్లాడారు. చరిత్రలో చూడని విధంగా ఎపిలో సిఎం జగన్ ఎనలేని అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు అందించారన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోమారు వైసిపిని ఆదరించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటేశ్వరరావు, ఇఒఆర్‌డి నాగరాజురావు, ఎఒ కవితారాణి, సర్పంచి గంగమ్మ, ఎంపిపి గంగమ్మవెంకటరత్నం, కన్వీనర్ నారాయణరెడ్డి, వైస్ ఎంపిపి రత్నమ్మనారాయణ, సింగిల్‌విండో ఛైర్మన్ కొల్లప్ప, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

చంద్రబాబు సమక్షంలో పారిశ్రామికవేత్తలు టిడిపిలో చేరిక


చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన పారిశ్రామికవేత్తలు

మడకశిర : నియోజకవర్గానికి చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు గురువారం మంగళ గిరి పార్టీ కార్యాల యంలో టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. రత్నగిరి బ్యాంక్ యజమాని మాకం రమేష్‌బాబు, సర్వోదయ కాలేజీ కరస్పాండెంట్ నీలకంఠాపురం ఆదినారాయణ, వ్యాపారవేత్తలు సిఎస్.కృష్ణమూర్తి, వెచ్చం రమేష్‌బాబు, వారి అనుచరులు టిడిపిలో చేరగా చంద్రబాబు పసుపు కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. అంతకుముందు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మంగళగిరి టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మడకశిర వాణిజ్య విభాగం సంఘం అధ్యక్షుడు కట్టా కిషోర్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి ని జిల్లా వ్యాపంగా తెలుగుతమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు, పార్టీ కార్యాలయాల్లో చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. టిడిపి జెండాను ఆవిష్కరించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు, ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేయడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగు వారి కీర్తిని ప్రపంచానికి చాటిన మహనీయులు ఎన్టీఆర్ అని నాయకులు కొనియాడారు.

టిడిపి హయాంలో బిసిలకు పెద్దపీట : పల్లె

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

టిడిపిలో బిసిలకు పెద్ద పీట వేశారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పల్లె గురువారం మండల పరిధిలోని కొండకమర్లలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జయహో బిసి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ గంగిరెడ్డిపల్లి, బత్తిని పల్లి, కుసుమ వారి పల్లి,తొట్లి వారిపల్లి మీదుగా మండల కేంద్రంలోని ఐటిఐ వరకు ర్యాలీ సాగింది. ఐటిఐలో ఏర్పాటు చేసిన సమావేశంలో పల్లె మాట్లాడుతూ బీసీలకు రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన ఘనత ఎన్టీ రామారావు, చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. బీసీల నయవంచకుడుగా జగన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 75 మంది బీసీ నాయకులపై దాడులు చేశారన్నారు. తన ప్రాణం ఉన్నంత వరకు టీడీపీలోనే కొనసాగుతానని పల్లె అన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఎన్నికల ముందు చెరువులకు శంకుస్థాపన పేరుతో ప్రజలను మభ్య పెట్టేందుకు చూస్తున్నారని, గంపెడు మట్టి కూడా రోడ్ల పై వేయలేని వారు 193 చెరువులకు నీరు ఎలా తెస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి జిల్లా నాయకులు అంబికా లక్ష్మీనారాయణ, కుంటిమద్ది రంగయ్య, బోయ రామాంజనేయులు, సామకోటి ఆదినారాయణ, టీడీపీ మండల కన్వీనర్ జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్ట ఓబుల్ రెడ్డి , అంజనప్ప ,పొగాకు షఫీ డాక్టర్ జాకీర్, పీట్ల సుధాకర్ , జనసేన నియోజకవర్గ నాయకుడు అబ్దుల్లా పాల్గొన్నారు.

జయహో బిసి కార్యక్రమంలో మాట్లాడుతున్న పల్లె

కర్తవ్యాన్ని నిర్వర్తించాలి

కొత్తచెరువు : సమాజంలో ప్రతి ఒక్కరు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని సమరస సేవ ఫౌండేషన్ ప్రచార చైర్మన్ సుధాకర్ తెలిపారు. కర్తవ్‌బోధ్ దివస్ జనవరి 12వ తేదీ వివేకానందుని జయంతి నుండి ఈనెల 23వ తేదీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గురువారం కొత్త చెరువులోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు కర్తవ్యం బోధనల గురించి తెలియ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపియుఎస్ జిల్లా అధ్యక్షులు చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి రాజేంద్రప్రసాద్,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ

గాండ్లపెంట : పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల తయారీపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఒ రామానాయక్ మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి సంబంధించి గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయాలో ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జగన్మోహన్, ఈవోఆర్డీ సునీత, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ కిరణ్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఎస్ బాషా, రవికుమార్, ఓబులమ్మ, భవాని, మహమ్మద్ రఫీ, శంకర్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : గ్రామాల అభివృద్ధిలో అధికారులదే కీలకపాత్ర అని ఎంపీడీవోకార్యాలయ ఏవో శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివద్ధి ప్రణాళికలో భాగంగా రెండవ రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాలను గుర్తించి సదరు నివేదికలను ఉన్నతాధికారులకు అందజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గ్రామాల్లో అవసరమైన పనులను ఎలా గుర్తించాలి. వాటిని ఎలా నమోదు చేయాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎమ్మెల్యే పాదయాత్ర

పుట్టపర్తి అర్బన్ : డాక్టర్ వైయస్సార్ రైతు విజయ సంకల్ప పాదయాత్రను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి శుక్రవారం నుంచి ప్రారంభించనున్నారు. ఈ మేరకు పుట్టపర్తి వైసీపీ కార్యాలయం నుంచి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నల్లగొండ రిజర్వాయర్ వద్ద భూమి పూజ చేసి పైలాన్ని ఆవిష్కరించనున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నేటి నుంచి పది రోజులపాటు 102 గ్రామాల మీదుగా 163 కిలోమీటర్లు ఈ పాదయాత్ర కొనసాగుతుంది. పదవరోజు పుట్టపర్తి రూరల్ మండలంలోని చెర్లోపల్లి లో భారీ బహిరంగ సభతో ఈ పాదయాత్ర ముగుస్తుంది.

ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం

హిందూపురం : పట్టణంలోని సప్తగిరి జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు రెండో రోజు గురువారం ఆంధుల ఆశ్రమ పాఠశాల ఆవరణంలో జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మంజూనాథ్, ఎఒ గంగిరెడ్డిలు మాట్లాడుతు ప్రతి సంవత్సరం ఒక ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో జగనన్న స్వచ్ఛ సంకల్పలో భాగంగా పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు ప్రజలను చైతన్య వంతులను చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంధుల పాఠశాల ప్రిన్సిపల్ అబ్దుల్ కరీం, ఎన్‌ఎస్‌ఎస్ పిఒలు ప్రకాష్, నాగేంద్ర, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

బుక్కపట్నం : మండల కేంద్రానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త, టౌన్ కన్వీనర్ జంగం వెంకట్రాముడు పెదనాన్న జంగం నారాయణ అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి నారాయణ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ధర్మవరం టౌన్ : ధర్మవరం పట్టణంలోని వైసీపీకి చెందిన 50 కుటుంబాలు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.వీరికి పరిటాల శ్రీరామ్ పార్టీ కండువా వేసి సాదారంగా ఆహ్వానించారు. అనంతరం పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ... పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఇచ్చి గౌరవిస్తామన్నారు.

13న చేనేత రాష్ట్ర మహాసభలు

ధర్మవరం టౌన్ : గుంటూరు జిల్లా మంగళగిరిలో ఈనెల 20,21 తేదీలలో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికసంఘం రాష్ట్ర 13వ మహాసభలను జయ ప్రదం చేయాలని చేనేత కార్మికసంఘం తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటస్వామి, వెంకటనారాయణలు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక కదిరిగేటువద్దగల చేనేత విగ్రహం వద్ద రాష్ట్ర 13వ మహాసభలకు సంబంధించిన పోస్టర్లను విడుదలచేశారు.

ఇంటి పేరులో మార్పు

ఆలూర్ (ALUR) ప్రసన్న కుమారి (పూర్వపు పేరు) C/o ఆలూర్ సుబ్రమణ్య శర్మ డోర్ నెంబర్ 26-4-1165/2 5వ క్రాస్ ఆర్.టి.సి.కాలనీ హిందూపూర్, శ్రీ సత్య సాయి జిల్లా ఆంధ్ర ప్రదేశ్ పిన్ కోడ్ 515201. నా ఇంటి పేరులో ఆలూర్ (ALUR) ప్రసన్న కుమారి (పూర్వపు పేరు)ను ఆలూర్ (ALOOR) ప్రసన్న కుమారి (ప్రస్తుత పేరు) గ మార్చుకుంటున్నాను. ఇక మీద అన్ని వ్యవహారములకు నా పేరు ఆలూర్ (ALOOR) ప్రసన్న కుమారి గా వ్యవహరించబడును.

ఎ.ప్రసన్న కుమారి

సమస్యలు పరిష్కరించేదాకా పోరాటం

షోకాజ్ నోటీసులకు సమాధాన పత్రాలతో నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులుఓబులు, నాయకులు, అంగన్వాడీలు

కదిరిలో షోకాజ్ నోటీసులకు సమాధాన పత్రాలు అందజేస్తున్న అంగన్వాడీలు

పెనుకొండలో వినూత్న నిరసన

ఓబుళదేవర చెరువు : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేదాకా పోరాటం కొనసాగుతుందని సిఐటియు.రాష్ట్ర ఉపాధ్యక్షులు.జి ఓబులు అన్నారు. గురువారం ఓబుల దేవర చెరువు, నల్లమాడ, అమడగూరు మండలాలకు చెందిన అంగన్వాడీలు స్థానిక మహమ్మదాబాద్ క్రాస్‌లో నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మెలో పాల్గొన్న ఓబులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు సిడిపిఒ వరలక్ష్మికి జవాబు ఇచ్చామని అన్నారు. సమ్మె చేపట్టి 38 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు వి రమణ, కుళ్లాయప్ప, శ్రీరాములు, అంగన్వాడీలు రంగమ్మ, మణిమాల, కిష్టమ్మ, ఆదిలక్ష్మి. కమలమ్మ, వరలక్ష్మి, అరుణమ్మ, ఆశీర్వాదమ్మ. అనసూయ, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల : ప్రభుత్వ బెదిరింపులకు భయపడకుండా ఐక్యతగా డిమాండ్ల సాధన కోసం పోరాటం చేయాలని అంగన్వాడీలకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు భరోసా పిలుపునిచ్చారు. సమ్మెలో భాగంగా అంగన్వాడీలు పట్టణంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని గురువారం ఓబులు సందర్శించి వారికి సంఘీ భావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మె నేపథ్యంలో ప్రభుత్వం కొన్ని డిమాండ్ల పరిష్కారానికి ముందుకొచ్చిందని, చర్చల్లో ఒప్పుకున్న సమస్యలపై జిఒ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మాకు భయపడకుండా పోరాటం కొనసాగించాలని, సిఐటి యు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. విజయవాడలో చేపట్టిన ఆమరణ దీక్షలను జయప్రదం చేయాలని కోరారు. ఎంపి, ఎమ్మెల్యేల వేతనాలు పెంచుతున్న ప్రభుత్వం వెట్టిచాకిరీ చేస్తున్న సామాన్య ఉద్యోగుల వేతనాలు పెంచడంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తుందని విమర్శించారు. ఇప్పటికే చర్చల ద్వారా 60 శాతం డిమాండ్లు సాధించామని, పోరాటం ఇలాగే కొనసాగితే వంద శాతం ఫలితం దక్కుతుందన్నారు.

కదిరి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు జారీ చేసిన షోకాజ్ నోటీసులు ఉపసంహరించుకోవాలని అంగన్వాడీ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 38వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా గురువారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ధర్నా నిర్వహించారు. అనంతరం సోకాజ్ నోటీసులను వెనక్కి తీసుకోవాలని ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ అధికారులు అంగన్వాడీలకు ఇచ్చిన షోకాజ్ నోటీసులకు వివరణ ఇస్తూ సిడిపిఒ రాధికకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సుబ్బిరెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జిఎల్ నరసింహులు, జగన్మోహన్, బాబ్జాన్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాబున్నీసా, సుశీల, వకుల, సుజాత, లక్ష్మీదేవి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 38 రోజులకు చేరుకుంది. గురువారం నిర్వహించిన అంగన్వాడీల సమ్మెకు సిఐటియు నాయకుడు రామకృష్ణ, స్థానిక నాయకులు రామాంజనేయులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు లక్ష్మీదేవి, సుజాత, భారతి తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకపోతే అమరణ దీక్షకు దిగుతామని అంగన్వాడీ యూనియన్ నాయకులు హెచ్చరించారు. తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి 38వ రోజుకు చేరింది. గురువారం పట్టణంలోని సద్భవన్ సర్కిల్‌లో దీక్షా శిబిరంలో మోకాళ్లపై కుర్చొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి లావణ్య, నాయకులు శిరీషా, శైలజ, నాగమ్మ, వరలక్ష్మితో పాటు పెద్ద ఎత్తున అంగన్వాడీలు పాల్గొన్నారు.

బత్తలపల్లి : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు శ్రామిక మహిళ కన్వీనర్ దిల్షాద్ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వాసంతి, రజియా, వసంత, రజిత, కృష్ణవేణి, సున్నిబేగం, జయసుధ, అరుణ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : సమ్మెలో భాగంగా అంగన్వాడీలు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. అంగన్వాడీల సమస్యలపై సిఎం జగన్ స్పందించి పరిష్కరించా లని, లేనిచో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, ట్రాన్స్‌పోర్ట్ రంగం రాష్ట్ర నాయకులు రఫిక్, జిల్లా కార్యదర్శి పెడబల్లి బాబా, తిప్పన్న, వజ్రం నాగప్ప, ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు జయమ్మ, బావమ్మ, సెక్టార్ లీడర్లు వరలక్ష్మి, అనిత పాల్గొన్నారు.

మడకశిర : అంగన్వాడీల నిరవధిక సమ్మె నేపథ్యంలో ప్రభుత్వం వారికి నోటీసులు జారీ చేసింది. వెంటనే విధుల్లో చేరాలని లేనిచో చర్యలు తప్పవని నోటీసులో పేర్కొంది. దీనిపై స్పందించిన అంగన్వా డీలు అధికారులకు సంజాయిషీ పత్రాలు ఇచ్చారు. సమస్యలు పరిష్కరించేంత వరకూ దశల వారీగా ఆందోళనలు చేపడతామని యూనియన్ నాయకురాలు శ్రీదేవి ఉషారాణి స్పష్టం చేశారు.

లేపాక్షి : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ సిబ్బంది సమ్మెను కొనసాగించా రు. వీరికి సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. సమ్మెలో భాగంగా నిరసన కార్యక్రమం చేపట్టిన సిఐటియు జిల్లా నాయకులు ప్రవీణ్‌కుమార్ 15రోజులు రిమాండ్‌లో ఉండి బెయిల్‌పై రావడంతో ఘనస్వాగతం పలికారు. అతడిని సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజా ఉద్యమం చేసే వారిపై కేసులు తప్పవని, వాటికి వెనుకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకుడు నరసింహప్ప, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

అమరాపురం : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు సమ్మెను కొనసాగించారు. రోడ్డుపైనే వంటావార్పు కార్యక్రమం చేపట్టి అక్కడే భోజనం చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకుడు మహబూబ్‌ఖాన్, యూనియన్ లీడర్లు నాగవేణి, అనసూయమ్మ, మంజుల, భారతి, లక్ష్మి, రామక్క, సరస్వతి, సారక్క పాల్గొన్నారు.

గుడిబండ : స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు నిరవధిక సమ్మెను కొనసాగించారు. దీక్షా శిబిరాన్ని టిడిపి నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, నాయకులు మంజునాథ్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యదర్శి మహదేవమ్మ, సెక్టార్ లీడర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : 'జగనన్న నీకు కోటిదండాలయ్యా.మా సమస్యలను తక్షణమే పరిష్కరించండయ్యా' అంటూ అంగన్వాడీలు సమ్మె శిబిరంలో దండాలు పెడుతూ నిరసన చేపట్టారు. అంగన్వాడీలుచేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి 38వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు ఎల్ ఆదినారాయణతో పాటు పెద్దఎత్తున అంగన్వాడీలు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : అంగన్వాడీల సమ్మె 38 వ రోజుకు చేరింది అందులో భాగంగా తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో అంగన్వాడీలు సమ్మెను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఆటో పెద్దన్న , నాయకులు బాబు, వెంకటేశు, పోతలయ్య , చాంద్‌బాషా, సిపిఐ చల్ల శ్రీనివాసులు, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు రజియా తదితరులు పాల్గొన్నారు.

పరిటాల.. గోనుగుంట్ల గ్రూపుల మధ్య వాగ్వాదం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసే విషయంలో పరిటాల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల గ్రూపుల మధ్య మాటల యుద్ధం జరిగింది. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పాండురంగ సర్కిల్లోని ఎన్టీఆర్ విగ్రహాన్ని పూలతో ప్రత్యేకంగా ఆలంకరించారు. అయితే నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ చేతులమీదుగా గురువారం ఉదయం 10గంటలకు కార్యక్రమాన్ని నిర్వహించడానికి సిద్ధం చేశారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల వర్గీయులు 9 :30 గంటలకు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చడానికి వచ్చారు. దీంతో అక్కడే ఉన్న పరిటాల వర్గీయులు పరిటాలశ్రీరామ్ వచ్చి వెళ్లే వరకు వేయరాదని అడ్డుకున్నారు. దీంతో రెండు గ్రూపుల మధ్య మాటల యుద్ధం జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఆలోపు పరిటాల శ్రీరామ్ వచ్చి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి వెళ్లిపోయారు. ఆ తరువాత గోనుగుంట్ల వర్గీయలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

ప్రజాశక్తి - చిలమత్తూరు

అక్రమ అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురిచేసి ఉద్యమాలను ఆపలేరని, పేదప్రజల కోసం ఉద్యమాలను కొనసాగిస్తామని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఇటీవలే అక్రమ కేసులో అరెస్టు అయి 14 రోజులు జైలులో ఉండి బుధవారం సాయంత్రం బెయిల్‌పై విడుదలైన ప్రవీణ్ కుమార్‌కు గురువారం చిలమత్తూరు మండల కేంద్రంలో అంగన్వాడీలు,ఇంటి స్థలాల పోరాటంలోని పేదలు, కార్మికులు ఘనంగా స్వాగతం పలికారు. తమ కోసం పోరాటం చేస్తున్న ప్రవీణ్ కుమార్‌పై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి జైలుకి పంపారని అన్నారు. ఎర్రజెండా నాయకులకు కేసులు అరెస్టులు కొత్తకాదని అన్నారు. చేయని తప్పుకు అక్రమంగా కేసు నమోదు చేయడం దారుణం అని అన్నారు. రాజకీయ కుట్రలతో ఉద్యమాలు ఆగవని ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటేష్, లక్ష్మీనారాయణ, రామచంద్ర, అంగన్వాడీ యూనియన్ నాయకులు శోభమ్మ తదితరులు పాల్గొన్నారు.

పట్టు రైతులను ఆదుకోవాలి

ధర్మవరంలో ఒంటికాలిపై నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు, రీలర్లు, నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పట్టు రైతులకు ఇవ్వాల్సిన ఇన్సెంటివ్‌ను వెంటనే విడుదల చేసి, రైతులను ఆదుకోవాలని పట్టు రైతు సంఘం, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పట్టు రైతులకు ఇన్సెంటివ్‌ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తు చేపట్టిన ఆందోళన రెండవ రోజుకు చేరింది. గురువారం పట్టు గూళ్ళ మార్కెట్ ముందు పట్టు రైతు సంఘం ఆధ్వర్యంలో పట్టు రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పట్టు రైతు సంఘం రాష్ట్ర నాయకులు ధనాపురం వెంకట్రామిరెడ్డి, ఓపిడిఆర్ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు అమానుల్లాలు మాట్లాడుతు రాష్ట్రంలో మల్బరీ రైతులను జగనన్న ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు పట్టు రైతులకు, రీలర్లకు ఇవ్వాల్సి ఇన్సెంటివ్ (పట్టు ప్రోత్సహకం)ను విడుదల చేయలేదన్నారు. పట్టు రైతులకు న్యాయం జరిగే వరకు తామ నిరవధిక సమ్మెను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టు రైతు సంఘం నాయకులు సిద్దారెడ్డి, జయరామిరెడ్డి, రీలర్ల అసోసియేషన్ నాయకులు ముస్తఫాతో పాటు పెద్ద ఎత్తున రైతు సంఘం నాయకులు, రైతులు, రీలర్లు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : ఐదేళ్లగా పెండింగ్లో ఉన్న ఇన్సెంటివ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక సిరికల్చర్ కార్యాలయం వద్ద పట్టు రైతులు, రీలర్లు సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న సంఘీబావం ప్రకటించారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరంలో మోకాళ్లపై నిలబడి నిరసన చేశారు. అనంతరం జంగాలపల్లి పెద్దన్న మాట్లాడుతూ 2019 నుంచి ఇప్పటివరకు ధర్మవరం పట్టుగూళ్ల మార్కెట్‌కు సంబంధించి రూ.10కోట్లు బకాయిలు రావాల్సి ఉందన్నారు. ఇప్పటివరకు 12 సార్లు ప్రభుత్వ పెద్దలను కలిసి సమస్యను వివరించామన్నారు. 15 రోజుల్లో బకాయిలను విడుదల చేస్తామని చెప్పి మూడేళ్ళ గడుస్తున్నా మూడు రూపాయిలు కూడా విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నేటి నుంచి జిల్లాలో కులగణన సర్వే

విడియో కాన్ఫరెన్సులో సమీక్షిస్తున్న జేసీ

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

కుల గణన సర్వే కార్యక్రమం శుక్రవారం నుంచి ఈనెల 28వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో కులగణన సర్వేపై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగుల ద్వారా కుల గణన సర్వే నిర్వహించడానికి తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈనెల 19 నుంచి 28 వరకు పది రోజులపాటు మొబైల్ యాప్ ద్వారా డోర్ టు డోర్ సర్వే నిర్వహిస్తామన్నారు. రెవిన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖ, ప్లానింగ్, సంక్షేమ శాఖల నుంచి ఎంపిక చేసిన సూపర్వైజర్లు మండల ప్రత్యేక అధికారులు, డివిజన్ జిల్లా అధికారులు ఈ సర్వేను పర్యవేక్షిస్తారన్నారు. సచివాలయం పరిధిలోని ఇంటింటికి సచివాలయ సిబ్బంది వాలంటీర్లు వెళ్లి కుల

జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

గణన సర్వే నిర్వహిస్తారన్నారు. దీనికోసం రూపొందించిన ప్రత్యేక యాప్ ఇప్పటికే అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ సర్వేపై సిబ్బందికి తగిన శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. బలహీన వెనుకబడిన వర్గాల వారికి మరింత మేలు జరగడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. ప్రజలందరూ ఇంటింటికి వచ్చే సర్వే అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ శివారెడ్డి, సిపిఒ విజయ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వదంతులు నమ్మొద్దు : పరిటాల

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే టికెట్ విషయంలో వదందులు నమ్మొద్దని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాలశ్రీరామ్ తెలిపారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను పట్టణంలో ఐదు రోజులపాటు నిర్వహించిన పాదయాత్రలో ప్రజలు పలు సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఇందులో ప్రధానమైన హ్యాండ్లూమ్ వ్యవస్థను కాపాడుకోలేకపోతే కచ్చితంగా ధర్మవరం కనుమరుగవుతుందన్నారు. అందుకే తన మొదటి ప్రాధాన్యత హ్యాండ్లూమ్స్ పరిరక్షణే అని అన్నారు. ముఖ్యంగా నారాలోకేశ్ చేనేత రంగాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటించారని చేనేతలకు ఎలాంటికష్టనష్టాలు లేకుండా హ్యాండ్లూమ్ వ్యవస్థను కాపాడుతారని అన్నారు. ఎమ్మెల్యే టికెట్ విషయంలో కొందరు మాట్లాడే గాలి మాటలు నమ్మవద్దని సూచించారు. ధర్మవరంలో టీడీపీజెండా ఎగురవేసేది ఖాయమన్నారు. ఈ సమావేశంలో నాయకులుకమతంకాటమయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు పరిశే సుధాకర్, ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

బాలయ్య అభిమానికి పరామర్శ

ఖాజాను పరామర్శిస్తున్న టిడిపి నాయకులు

గోరంట్ల : పట్టణానికి చెందిన నాల్గో వార్డులో నివాసం ఉంటున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అభిమాని ఖాజా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా మండల టిడిపి నాయకులు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారిలో మండల కన్వీనర్ సోమ శేఖర్, ప్రధాన కార్యదర్శి అశ్వత్థరెడ్డి, నాయకులు అజంతుల్లా, ముమైత్‌ఖాన్, బీరే వేణు, బొబ్బిలి రామ్మో హన్ పాల్గొన్నారు.

యువతలో నైపుణ్యం వెలికితీసేందుకే 'ఆడుదాం ఆంధ్ర'

గుడిబండ : యువ క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకే ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపిడిఒ రామారావు తెలిపారు. పంచాయతీ పరిధిలోని ఆయా పాఠశాలల్లో నిర్వహించిన 'ఆడుదాం ఆంధ్ర'లో గెలుపొందిన క్రీడాకారులకు గురువారం గుడిబండలో కబడ్డీ, ఖోఖో, తదితర పోటీలు నిర్వహించారు. ఇక్కడ గెలుపొందిన వారిని తాలూకా స్థాయికి, ఆ తర్వాత జిల్లా స్థాయికి ఎంపి క చేస్తారని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

టిడిపి నేత మృతికి సంతాపం

అమరాపురం : మండల పరిధిలోని ఆరోనపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు వీరనాగప్ప మృతి పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే ఈరన్న, టిడిపి రాష్ట్ర కుంచిత ఒక్కలిగ సాధికార కన్వీనర్ పాండురంగప్ప సంతాపం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సునీల్ కుమార్, రొళ్ల జడ్పిటిసి అనంతరాజు, ప్రకాష్ తిమ్మేగౌడ్, రాజశేఖర్, వీరేష్, రంగస్వామి, వీరేంద్ర, ప్రభాకర్‌నాయక్, శివన్న, మధుసూదన్, రాజప్ప, జయరామప్ప, హనుమంతు, సన్నప్ప, తిప్పేస్వామి, పరమేష్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మహిళ హత్య కేసు ఛేదింపు

ముదిగుబ్బ : అనంతపురం నగరానికి చెందిన మహిళ హత్యకేసును పోలీసులు ఛేధించారు. ఈ హత్యకు సంబంధించి సిఐ యతీంద్ర తెలిపిన వివరాలు... అనంతపురంలోని రామ్‌నగర్‌కు చెందిన లక్ష్మీదేవి వడ్డీ వ్యాపారం చీటీలు నడుపుతుండేది. ఈ నేపథ్యంలో అనంతపురానికి చెందిన ఆదినారాయణతో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్తా వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఆ చనువుతో ఆదినారాయణ 5 లక్షల రూపాయల డబ్బులు, బంగారం తదితర వాటిని లక్ష్మీదేవికి ఇచ్చారు. అయితే లక్ష్మీదేవి అనంతపురంలోని పాత ఊరికి చెందిన మరొక వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగించేది. ఇది తెలిసిన ఆదినారాయణ లక్ష్మీదేవిని మందలించారు. తాను ఇచ్చిన ఐదు లక్షల డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో ఆమె అనంతపురంలోని పాత ఊరికి చెందిన వ్యక్తితో బెదిరించింది. దీంతో ఆదినారాయణ లక్ష్మీదేవితో కక్ష పెంచుకున్నాడు. ఆమెను ఎలాగైన హతమార్చాలని నిర్ణయించుకున్నాడు. ఆదినారాయణ తనకున్న పాత పరిచయంతో లక్ష్మీదేవికి మాయమాటలు చెప్పి ముదిగుబ్బ మండలం దొరిగల్లు అటవీ ప్రాంతంలోకి తీసుకుని వచ్చాడు. వీరు గతంలోను ఇలాగే వస్తుండటంతో లక్ష్మీదేవి నమ్మి దొరిగల్లు అటవీప్రాంతానికి ఆదినారాయణతో కలసి వచ్చింది. ఇలా వచ్చిన వారు ఇద్దరూ కలిసి మద్యం తాగారు. ఆరువాత ఆదినారాయణ చీరతో లక్ష్మీదేవి గొంతు నులిమి హత్య చేశాడు. ఈనేపథ్యంలో లక్ష్మీదేవి రెండవ కుమార్తె నందిని తన తల్లికి పలుమార్లు ఫోన్ చేసింది. అయితే ఫోన్ స్విచ్‌ఆఫ్‌లో ఉండటంతో అనుమానం వచ్చి ఆదినారాయణకు ఫోన్ చేసింది. ఆదినారాయణ లక్ష్మీదేవిని హత్య చేసినట్లు నందినికి చెప్పాడు. దీంతో లక్ష్మీదేవి కుమార్తె నందిని అనంతపురంలోని ఫోర్త్ టౌన్ పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ఆధారంగా ఆదినారాయణను అదుపులోకి తీసుకున్న పోలీసులు అతను చెప్పిన ఆనవాళ్లు ప్రకారం ముదిగుబ్బ మండలం దొరిగలుల అటవీ ప్రాంతంలోకి వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ యతీంద్ర తెలిపారు.

కర్నాటక మద్యం స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్

మడకశిర : కర్నాటక మద్యం అక్రమ రవాణా నివారణ చర్యల్లో భాగంగా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఉంచారు. ఇందులో భాగంగా గురువారం మడకశిర సెబ్ స్టేషన్ పరిధిలోని గుడిబండ మండ లం జంబులబండ గ్రామ శివారులో కర్నాటకలోని పావగడ తాలూకాలో కొత్తూరు గ్రామానికి చెందిన వీరాంజనేయ నుంచి కర్నాటక మద్యం స్వాధీనం చేసుకొని అతడిని రిమాండ్‌కు పంపినట్లు సిఐ భార్గవ రెడ్డి తెలిపారు. దాడుల్లో సెబ్ ఎస్ఐ ఫరూక్ ఆజాం, ఈహెచ్‌సి సాల్మన్‌రాజు, ఈసీ రవీంద్ర, సువర్ణ పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న కారు.... ఒకరి మృతి

పెనుకొండ : మండల పరిధిలోని వెంకటరెడ్డిపల్లి సమీపంలో జాతీయ రహదారిపై గురువారం ఉదయం లారీని కారు ఢీకొనడంతో ఒకరి మృతి చెందగా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. కియా ఇండస్ట్రీస్ పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ ప్రసాద్ తెలిపిన వివరాలు.. కర్నాటకలోని యాదగిరిలో జరిగిన ఓ కార్యక్రమాని కి వెళ్లి తిరిగి సొంతూరు బెంగళూరుకు కారులో వెళ్తుండగా లారీని ఢీకొనడంతో శ్రీదేవి(25) అక్కడికక్కడే మృతి చెందగా భర్త భీమారెడ్డి, అత్త నరసమ్మ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు గాయపడిన వారిని పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.

మడకశిరలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న, టిడిపి నాయకులు



ధర్మవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పరిటాల శ్రీరామ్, ఎన్టీఆర్ క్యాంటిన్ వద్ద పేదలకు అన్నదానం

పెనుకొండ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న టిడిపి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి, నాయకులు

పెనుకొండలో ఎన్టీఆర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించిన సవితమ్మ, టిడిపి నాయకులు

లేపాక్షిలో..

రొద్దం పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

గోరంట్లలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా వేసి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

మడకశిరలో..

మడకశిరలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నా టిడిపి నాయకులు

ఎన్టీఆర్‌కు టిడిపి ఘన నివాళి

తెలుగువాడి సత్తా చాటిన ఎన్టీఆర్ : పరిటాలశ్రీరామ్

ధర్మవరం టౌన్ : దేశంలోనే తెలుగువాడిసత్తాను చాటిన వ్యక్తి నందమూరి తారకరామారావు అని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతినిటీడీపీ నాయకులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాండురంగసర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహానికి పరిటాలశ్రీరామ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగుమహిళలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆనంతరం కొత్తపేట రైల్వేస్టేషన్ ఎదుట ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కమతం కాటమయ్య, ఫణికుమార్, చింతలపల్లిమహేశ్ చౌదరి, పరిశేసుధాకర్, భీమనేని ప్రసాద్‌నాయుడు, పురుషోత్తంగౌడ్, పోతుకుంటలక్ష్మన్న, ఆంబటిసనత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమపథకాల సృష్టికర్త ఎన్టీఆర్

బడుగుల అభివృద్ధికి పాటుపడిన వ్యక్తి ఎన్టీఆర్ అని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల అనుచరులు పేర్కొన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని పాండురంగస్వామి సర్కిల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల అనుచరులు డిష్ రాజు, చిగిచెర్ల అరవిందరెడ్డి, చిలకం సూర్యనారాయణరెడ్డి, బోడగలగిరిధర్, తుంపర్తి పరమేశ్, నబీరసూల్, కొండాశీన, నారాయణస్వామియాదవ్, గంధమనేని నారాయణస్వామి పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ సేవలు ప్రజల గుండెల్లో పదిలం

హిందూపురం : రాష్ట్ర ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలు ఎప్పటికి పదిలంగా వుంటాయని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మినారాయణ, పట్టణ అధ్యక్షులు రమేష్‌కుమార్, సీనియర్ నాయకులు నెట్టప్ప, రాష్ట్ర నాయకులు కొల్లకుంట అంజినప్ప, ఆర్ఎంఎస్ షఫివుల్లా అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని గురునాథ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, సూగూరు, సూరప్ప కట్ట వద్ద ఉన్నా ఎన్టీఆర్ విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రూరల్ మండలం మిట్టామీదపల్లి వద్ద మాజీ సర్పంచి రాము ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ అనిల్ కుమార్, కన్వీనర్లు అశ్వర్థ రెడ్డి, జయప్ప, రంగారెడ్డి, మీడియా కో ఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్, కార్యనిర్వాహక కార్యదర్శి కె ఎల్ ఆదినారాయణ, పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు జేపీకే రాము, పార్లమెంట్ ఐటీడీపీ అధ్యక్షుడు రామాంజనేయులు, లీగల్ సెల్ శివ శంకర్, రాష్ట్ర బిసి మహిళ, మైనార్టీ రైతు సెల్ కార్యదర్శిలు బేవణహళ్లి ఆనంద్, అమర్నాథ్, పరిమళ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : తెలుగువారి కీర్తిని ప్రపంచానికి చాటిన మహనీయులు నందమూరి తారక రామా రావు అని మాజీ ఎమ్మెల్యే కె.ఈరన్న కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఈరన్న స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈరన్న మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. కార్యక్రమంలో టిడిపి వక్కలిగ రాష్ట్ర కన్వీనర్ పాండురంగప్ప, నాయకులు ఆదినారాయణ, అశ్వత్థమప్ప, డా.సునీల్‌కుమార్, ప్రకాష్, రాజగోపాల్, రామాంజనేయులు, కెంచప్ప, బుజ్జి, టిడి.పల్లి మంజునాథ్, కల్లుమర్రి ఎంపిటిసి నగేష్, అచ్చంపల్లి రమేష్, పత్తికుంట నరేష్, ఈశ్వర్‌సాగర్, శివ, శీన, మూర్తి నాయక్, కరియన్న, శ్రీనివాసులు, రమేష్, మాలింగప్ప, వెంకటరమణ, రంగనాథ్, అజయ్, గోపాల్, చిన్నయ్య, ప్రభాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ యుగపురుషుడు

టిడిపి నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అన్నదానం ఏర్పాటు చేశారు. పలువురు రక్తం దానం చేశారు. టిడిపి జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి రాధాకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగపురుష డని కీర్తించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో చంద్రప్ప, కృష్ణ మూర్తి, కల్లుమర్రి సర్పంచి నాగరాజు, మనోహర్, లక్ష్మీనారాయణ, తిమ్మరాజు, పుల్లయ్యచౌదరి, సుబ్బారెడ్డి, రాజు, రవీంద్రరెడ్డి, మార్కెట్ బాబు, కౌన్సిలర్ ఉమాశంకర్, సుబ్బరాయుడు, కోట్ల రంగేగౌడ్, వెంకటాద్రి, రంగనాథ్, రామకృష్ణనాయక్, మంజునాథ్, బేగార్లపల్లి రవి, చంద్ర పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల అభిమానులు మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ నాథ్ రెడ్డి, నారాయణస్వామి, రెడ్డప్ప, లక్ష్మీనారాయణ, సురేష్, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం మండల నాయకులు రమేష్ బాబు, ప్రభాకర్ నాయుడు, తుమ్మల మనోహర్, సూరి, కార్యకర్తలు తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నల్లమాడ : ఎన్టీఆర్ వర్ధంతిని టిడిపి స్థానిక నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శంకర్, మాజీ కన్వీనర్ కేశవరెడ్డితో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నల్లచెరువు : మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో గురువారం ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మాబూసాబ్, మాజీ మండల కన్వీనర్ బషీర్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అంజనప్ప, సీనియర్ నాయకులు నాగభూషణ నాయుడు,దేవలం వేణు, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి పురస్కరించుకొని మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మల్ రెడ్డి, సీనియర్ నాయకులు పెద్ద రాసు సుబ్రహ్మణ్యం, సామకోటి ఆదినారాయణ, మాజీ సర్పంచి సాకే యశోద రాయుడు, మాజీ ఎంపీపీ బాలు, లావణ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : మండలంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్. శ్రీనివాసులు ,మండల కన్వీనర్ రామకృష్ణ, మాజీ సర్పంచులు వెంకటరమణప్ప, మాణిక్యం బాబా, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, నాయకులు రిటైర్డ్ టీచర్ నాగేందర్ ప్రసాద్, సుధాకర్, ఆలకుంట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి : పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జయప్ప, నాయకులు నాగలింగారెడ్డి, ఆవులరెడ్డి, క్రిష్టప్ప, రమేష్ పాల్గొన్నారు.

గుడిబండ : టిడిపి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దన కుంటప్ప, నాయకులు శివకుమార్, మంజునాథ్, క్రిష్టప్ప, రాజేంద్ర, పురుషోత్తం, జయరాం కార్యకర్తలు పాల్గొన్నారు.

రొద్దం : స్థానిక పెనుకొండ-పావగడ ప్రధాన రహదారిలోని టిడిపి కార్యాలయంలో మండల నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు, మం డల కన్వీనర్ నరహరి, చిన్నప్పయ్య, వాల్మీకి చంద్రశేఖర్, సుభాషిని, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు హరికృష్ణ, షణ్ముఖ, దుర్గ, నాయకులు రుద్ర, అంజనప్ప, నాగరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెనుకొండ

టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా జిల్లా అధ్యక్షు లు బికె.పార్థసారథి గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి, ఎన్టీఆర్ సర్కిల్‌లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బికె.సాయికళ్యాణ్, నాయకులు కురుబ కృష్ణమూర్తి, చిన్నవెంకటరాముడు, కేశవయ్య, రామలింగ, శ్రీనివాసులు, హుజూర్, సిద్దయ్య, గాయత్రి, జావీద్, బాలునాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ

పట్టణంలోని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సవితమ్మ ఎన్టీఆర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించి పలువురికి పంపిణీ చేశారు. ఎన్టీఆర్ అన్నా క్యాంటిన్ ద్వారా అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోరంట్ల : పట్టణంలో మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారథి వర్గీయులు వేర్వేరుగా ఎన్టీఆర్ వర్ధంతి సభలు నిర్వహించారు. నిమ్మల కిష్టప్ప బస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల కోసం ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని కొనియాడారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, ఉమర్‌ఖాన్, ఎల్ఎన్.నారాయణస్వామి, నరసింహులు, అజంతుల్లా, వేణు, జయరాం, బెల్లాలచెరువు చంద్ర, గంగాధరప్ప, మరిరెడ్డిపల్లి నరసింహులు పాల్గొన్నారు.

కొత్తచెరువులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా వేసి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

హిందూపురం రూరల్ మండలం మిట్టమీదపల్లిలో అన్నదానం చేస్తున్న దృశ్యం

ధర్మవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గోనుగుంట్ల అభిమానులు